## క్లుప్తంగా

### ఓటరుగా నమోదు చేసుకోవాలి



మల్హర్: 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని తాడిచర్ల, చిన్నతూండ్ల, మల్లారం పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, అధికారులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: కాటారం మండలం దామెరకుంట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనురాద తెలిపారు. ఎంపీసీ విభాగంలో 18(ఎస్సీ–10, ఎస్టీ–01, బీసీ–04, ఎస్సీ సీ–01, మైనార్టీ–01, ఓసీ–01, బైపీసీ విభాగంలో 3(ఎస్టీ–03) ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినీలు ఒరిజినల్ ధ్రువీకరణపత్రాలతో కళాశాలలో ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

### ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



టేకుమట్ల: మండల కేంద్రంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్ఠాపన వేడుకల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలాల సరోత్తంరెడ్డి, ఎంపీటీసీ ఆది రఘు, ఆలయ కమిటీ చైర్మన్ రాజయ్య, కటకం విద్యాసాగర్, రావికంటి చంద్రమౌళి, గుండా ప్రభాకర్, గుండా చంద్రమౌళి, భూపతి విద్యాసాగర్, రావికంటి యాదగిరి, దొడ్డ మల్లికార్జున్, శివనాదుని వేణు, బిజ్జాల సుదర్శన్, ఐత సత్యనారాయణ, చకిలం వేణు, చకిలం వెంకటేష్, కటకం, శరత్‌కుమార్, ప్రశాంత్, వినయ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి

భూపాలపల్లి అర్బన్: నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్పొరేట్ ఐఅండ్‌పీఎం జీఎం రవికుమార్ సూచించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళిక, వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై శనివారం ఏరియాలోని వివిధ విభాగాల అధికారులతో కార్పొరేట్ ఐఅండ్‌పీఎం జీఎం రవికుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏరియాలోని భూగర్భ, ఓపెన్‌కాస్టులకు కావాల్సిన యంత్రాలు, యంత్ర సామగ్రి, ఎలక్ట్రికల్ మెషినరీ, సర్వీస్ కెపాసిటర్స్ ప్లాంట్‌లు, కావాల్సిన పనిముట్లు, సదుపాయాల గురించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం శ్రీనివాసరావు, అధికారులు రవికుమార్, రామారావు, చక్రవర్తి, రామకృష్ణ, కవీంద్ర, తుకారాం, ఎన్‌వీరావు, రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, డాక్టర్ పద్మజ పాల్గొన్నారు.

### రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై హర్షం

పలిమెల: కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మాట్లాడుతూ కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల జెడ్పీ చైర్మన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షిణి ఎంతో కృషి చేశారని తెలిపారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి అనేక నిధులు వెచ్చించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అభివృద్ధికి కృషి చేస్తున్న జెడ్పీ చైర్మన్లకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యుదాఘాతంతో ఆవు మృతి

కాటారం: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని విలాసాగర్‌లో శనివారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళ్తే.. పప్పుల రాజు అనే రైతుకు చెందిన ఆవు గ్రామ శివారులోని పొలాల్లోకి పశుగ్రాసానికి వెళ్లింది. అప్పటికే తెగిపడిపోయిన తీగను ఆవు తాకి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

---

మహాముత్తారం: ములుగుపల్లిలో మొక్కలు నాటుతున్న గ్రామస్తులు



మహాముత్తారం: పెగడపల్లిలో..



మొగుళ్లపల్లిలో..



పలిమెలలో..



# మొక్కల పెంపకం అందరి బాధ్యత

కాటారం: నాటిన మొక్కలను పెంచడం అందరి బాధ్యత అని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నిర్వహించిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటారు. మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో 22,600 మొక్కలు నాటినట్లు ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మొక్కలు ప్రతి జీవికి ఎంతో లబ్ధిని చేకూరుస్తాయని తెలిపారు. మొక్కలతో పర్యావరణంలో సమతుల్యత ఏర్పడి వర్షాలు సమృద్ధిగా సకాలంలో కురుస్తాయని పేర్కొన్నారు. నాటిన మొక్కలను కాపాడేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపీటీసీలు తోట జనార్దన్, జాడి మహేశ్వరీ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపీఓ ఉపేంద్రయ్య, వార్డు సభ్యులు సతీశ్, శ్రావణ్, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మల్హర్: ఒక్కరోజు ఒక్క కోటి మొక్కలు కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆయా గ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు శనివారం వన మహోత్సం కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడిచర్ల, కొయ్యూరు, వల్లెకుంట, కొండంపేట, ఎడ్లపల్లి, నాచారం తదితర గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో 22 లోకేషన్‌లల్లో 14,250 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, ఎంపీడీఓ నరసింహమూర్తి, పలు శాఖల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



కాటారం: మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

టేకుమట్ల: మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ స్వామిరావుతో కలిసి ఎస్సై గట్ల సుధాకర్ మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లోని సిబ్బంది, వారి విధులను, ప్రజలతో పోలీసులకు ఉన్న సత్సంబాధాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ మహేందర్ ఉన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పోలీస్‌స్టేషన్‌లో తెలంగాణకు హరితహారంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమంలో శనివారం మొక్కలు నాటారు. సర్పంచ్ వసంత, ఎంపీటీసీ మమత, ఎస్సై లక్ష్మణ్‌రావు, కార్యదర్శి సత్యానారాయణ, వార్డు సభ్యులు రవి, కవిత, సత్యనారాయణ,ఫరీద్, సురేష్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవం, ఆజాదీకా అమృత్ మహోత్సవంలో నిరాజనంగా కోటివృక్షార్చన కార్యక్రమాన్ని కస్తూరిబా పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ రాణిబాయి, ఎంపీడీఓ రవీంద్రానాథ్, ఎంపీఓ ప్రసాద్, కార్యదర్శి సమ్మయ్య పాల్గొన్నారు.



మల్హర్‌లో..

**పోలీస్‌స్టేషన్‌లో..**

మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ వద్ద ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ, డీఈఈ సురేష్, ఏఈఈ వలీ, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ రమేష్, కార్యదర్శి సతీష్, పీల్డ్‌అసిస్టెంట్ రాజబాపు పాల్గొన్నారు.

మహాముత్తారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి వృక్షార్చన హరితహారం కార్యక్రమంలో భాగంగా ములుగుపల్లి జిల్లా పరిషత్, పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం మొక్కలు నాటారు. అలాగే మండల కేంద్రంలో ఉపాధిహామీ సిబ్బంది, కూలీలతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మొగుళ్లపల్లిలో..**

మొగుళ్లపల్లి: ప్రభుత్వం ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటేందుకు నిర్వహించిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణవేణి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీఓ వీరస్వామి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింగారావు, స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు పాల్గొన్నారు.

**పలిమెలలో..**

పలిమెల: కోటి వృక్షార్చనలో భాగంగా పలిమెల మండల పరిధిలోని పలు గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటారు. ముకునూరు, సర్కాయిపేట, దమ్మూరు, తీమేటిగూడెం గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి, ఏపీఓ సునీత శనివారం పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పుష్పలత, చుక్కమ్మ, సత్యనారాయణ, నరేష్, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, మదన్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



వెలిశాల ఉన్నత పాఠశాలలో..



మేడిగడ్డ వద్ద..



కాళేశ్వరంలో..



కాళేశ్వరం: కస్తూరిబా పాఠశాలలో.

---

### పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పర్యటిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

టేకుమట్ల(రేగొండ): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండలంలోని రేపాకలో మన ఊరు మన రమణన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. గతంలో కంటే నేడు పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల మనిషి అని కొనియాడారు. నియోజకవర్గంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సహకారం ఉంటుందని, అందరూ కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షుడు కొలెపాక భిక్షపతి, ఉమేష్ గౌడ్, విజ్జన్‌రావు పాల్గొన్నారు.

### 'రెవెన్యూ డివిజన్' ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కుల సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ లక్ష్మీ రాజయ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పూర్వ కాలం నుంచి మహదేవపూర్ తాలూకా అన్ని సబ్‌డివిజన్ కార్యాలయాలు ఉండేవని, ఒకప్పుడు రోడ్డు మార్గం సరిగ్గా లేని సమయంలో తాలూకాగా ప్రకటించి కార్యకలాపాలు నడిచేవని తెలిపారు. ప్రస్తుతం కాటారం మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తలిపారు. మండలంలోని ఎమ్మార్పీఎస్, మాల మహనాడు, నేతకాని, యాదవ, నాయిబ్రాహ్మణ, గంగాపుత్ర, మేర, విశ్వబ్రాహ్మణ, రజక, ముస్లీం, మైనార్టీ, మున్నూరుకాపు, ఆరె, దేవాంగ కులాలు ఒకే వేదిక మీదకు వచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పునారాలోచించాలని కోరారు.

---

## యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

టేకుమట్ల: మండల కేంద్రంలో గండ్ర మోహన్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు జీఎంఆర్ఎం ట్రస్టు చైర్మన్ గండ్ర గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతుందని అన్నారు. అందులో భాగంగానే యువతను సన్మార్గంలో నడిపేందుకు జీఎంఆర్ఎం ట్రస్టు నిరంతరం పని చేస్తూ ఉచిత డ్రైవింగ్ శిక్షణతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లను అందిస్తుందన్నారు. డ్రైవింగ్ శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువత స్వశక్తితో ముందుకు సాగవచ్చని సూచించారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రం, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోతో మండల కేంద్రంలోని ఆర్ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో సమర్పించాలని, మరిన్ని వివరాలకు 9951551072, 9966887474 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, సర్పంచ్, ఎంపీటీసీలు పాలాల సరోత్తంరెడ్డి, అడగాని రామారావు, చింతలపెల్లి స్వామిరావు, గునిగంటి మహేందర్, మహిపాల్ రెడ్డి, నల్లబెల్లి రవిందర్, ఆది రఘు, పండుగ శ్రీను, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సట్ల రవిగౌడ్, ఆకునూరి తిరుపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌతమ్‌రెడ్డి

## ఓటు వినియోగంపై విద్యార్థులకు అవగాహన



ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థిని



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ ఇంగ్లిష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో మాక్ పోలింగ్‌ను విద్యార్థులతో నిర్వహించారు. ఓటు వినియోగంపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. శనివారం స్కూల్ పీపుల్ లీడర్ పదవి కోసం ఏడుగురు విద్యార్థులు పోటిపడ్డారు. అందులో 10వ తరగతి విద్యార్థి సీహెచ్ మణికుమార్ సమీప విద్యార్థి ఎల్.భరత్‌పై 59ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అలాగే అసిస్టెంట్ స్కూల్ లీడర్ కోసం ఎనిమిది మంది విద్యార్థులు పోటీలో నిలువుగా 10వ తగరతి విద్యార్థి జి.శివ నాగ చక్రిక సమీప విద్యార్థి ఎల్.సాహితిపై 92ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. మాక్ పోలింగ్‌లో మొత్తం 730 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం సీహెచ్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఏ.రాజ్‌కుమార్‌లు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

టేకుమట్ల(గోరికొత్తపల్లి): పంటల్లో పురుగుల స్థాయిని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మారీ స్వచ్ఛంద సంస్థ అసోసియేట్ పీయూ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. శనివారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్, మారీ స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా రైతు అంతర్గత స్వీయ పరిశీలన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14 సంవత్సరాలుగా బీసీఐ నియమాలకు అనుగూనంగా వ్యవసాయ పద్ధతులను ఆచరిస్తున్నారా, లేదా అనే విషయాలపై స్వీయ అంతర్గత పరిశీలన చేశామన్నారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు బొట్టుపెట్టే పద్ధతిని అవలంభించాలన్నారు. కార్యక్రమంలో ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది బైకాని ప్రశాంత్, మోటి మనోహర్, ఏదుల సుధారాణి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అక్కల రమేష్

---

# రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే

భూపాలపల్లి రూరల్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని గోవా రాష్ట్రంలోని నవిలీనియం ఎమ్మెల్యే ఉల్లాస్ యశ్వంత్ తులేకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శనివారం బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి యశ్వంత్ తులేకర్ హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో తొమ్మిది రోజుల పాటు అన్ని గ్రామాలు అన్ని మండలాలు పర్యటించానని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరటం లేదని తనకు అనేక ఫిర్యాదులు అందాయన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ రఘునాథరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిషేధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశ్వంత్ తులేకర్

మహాముత్తారం: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని అస్సాం రాష్ట్ర శాసనసభ్యుడు ఉల్లాస్ యశ్వంత్ తులేకర్ బీజేపీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు సంపత్‌కుమార్ అధ్యక్షతన మండల స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేస్తే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీల్‌రెడ్డి, మంథని మాజీ శాసనసభ్యులు రాంరెడ్డి, మంథని అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రావు, మహాముత్తారం ఇన్‌చార్జ్ తిరుపతి, విజయారెడ్డి, నాయకులు పూర్ణచందర్, శ్రీహర్ష పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

కాటారం: తమ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ.. మండలంలోని ఆశ కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజుకు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారితోషికం లేని అదనపు పనులు తమతో చేయించవద్దని, పని భారం తగ్గించాలన్నారు. రూ. 18వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత, హెల్త్‌కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాదబీమా సౌకర్యం, అర్హులైన ఆశవర్కర్లను ఏఎన్ఎంలుగా గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వం తమతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ సేవలను ముందుకు తీసుకెళ్తున్న ఆశలపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజేశ్వరి, పద్మ, సమ్మక్క, జయప్రద, అంజు, రమాదేవి, లత, స్వరూపారాణి ఉన్నారు.

## మధర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకోవాలి



మధర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేస్తున్న జీఎం శ్రీనివాసరావు

టేకుమట్ల(రేగొండ): ప్రార్థించే పెదవుల కన్నా దానం చేసే చేతులు మిన్నా అని తెలిపిన కరుణామయి మధర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండలంలోని రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాలలో మధర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకన్న, సర్పంచ్ బిక్యానాయక్, బానోతు రాజేందర్, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం(హెచ్ఎంఆర్‌డీఎస్)లో మధర్ థెరిస్సా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు హాజరై మధర్‌థెరిస్సా చిత్ర పటానికి పూలమాలవేసి ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. సంస్థ నిర్వాహకులు రజిత రాజయ్య, ఏరియా అధికార ప్రతినిధి తుకారం పాల్గొన్నారు.